క్లుప్తంగా

ఏపీఎం విద్యార్థుల ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న పాపిరెడ్డి

నకిరేకల్ : ఇటీవల నిర్వహించిన సెమీ ఒలింపియాడ్ టెస్ట్‌లో నకిరేకల్‌లోని ఏపీఎం ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి గురువారం తెలిపారు. 6వ తరగతిలో సుదీక్ష చంద్ర 3వ ర్యాంకు, 9వ తరగతిలో గున్నాల అయా 9వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఏపీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

శాలిగౌరారం: మేతకోసం పంట పొలాలకు వెళ్లిన గేదె విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. ఈ సంఘటన మండలంలోని గురుజాల గ్రామంలో గురువారం జరిగింది. వివరాలు.. గ్రామంలోని కోక వెంకటయ్యకు చెందిన గేదె గ్రామ సమీపంలోని పంటపొలాల్లో మేతకు వెళ్లింది. ఈ క్రమంలో ఓ విద్యుత్ స్తంభం వద్ద తెగిపడిన తీగ తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ. 70 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని ఇద్దయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత, నర్సింహగౌడ్ గురువారం ఇద్దయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, చీమల వీరేశం, చిరగోని శ్రీశైలం, కాటం సత్తయ్య, గోలి గణేశ్, దేశబోయిన మల్లేష్, రూపని సుధాకర్, అంశాల శ్రవణ్‌కుమార్, గోలి నరేష్, దొండ యాదయ్య అరూరి శివ శివ కుమార్, బైకాని స్వామి ఉన్నారు.

లక్ష్య సాధనకు పట్టుదల, కృషి అవసరం

మిర్యాలగూడ టౌన్ : ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని మిర్యాలగూడ ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో ప్రతి నెలా ఆదర్శ ఉద్యోగులకు నగదు బహుమతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవార్డు పొందిన వారిలో కండక్టర్లు బిజిరెడ్డి, డిఎస్ రావు, ఆర్. అచ్చాలి, రివార్డు కండక్టర్లు డిబి రాజు, ఎం. హైమ, డి. చంద్రశేఖర్, జె. రాములు, ఏప్రిల్ క్యాష్ అవార్డు డ్రైవర్లు కె. బాలరాజు, జీఆర్‌కె రెడ్డి, బి. జనార్దన్, కేఎంపీఎస్‌లో రివార్డు డ్రైవర్లు .జీఆర్‌కె రెడ్డి, ఎండి బషీర్ హమీద్, వై. అంజనేయులు, ఎస్. రామాచారి, కె. లింగయ్య, పి. శ్రీనివాస్, జి. బాబురావు, సైదయ్య, పి. వెంకన్న, ఎస్‌కె దశీబు, మెకానికల్ విభాగంలో పి. సైదయ్య, శ్రామిక్ విభాగం నుంచి జి.వై. కొండల్‌లు క్యాష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ భారతీబాయి, ఎంఎఫ్ పుప్పాల యాదగిరిలతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులున్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

చండూరు : ప్రతినెలా 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ గల నిత్యావసర సరుకుల పంపిణీ గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కొనసాగింది. అదేవిధంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు కూతురు కోడి శృతి పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, ఫౌండేషన్ సభ్యులు రావిరాల గణేష్, రావిరాల రమేష్, కోడి ప్రీతి, ఇరిగి వెంకటేశం, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఏలె చంద్రశేఖర్, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

నకిరేకల్ : సీఐటీయూ ఆవిర్భవించి 54 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నకిరేకల్‌లో సీఐటీయూ జిల్లా సభ్యుడు వంటిపాక వెంకటేశ్వర్లు యూనియన్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు తాదువాయి రాములు, వీరయ్య, భిక్షం, సతీష్, నర్సింహ, లింగయ్య, కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు


జెండా ఎగురవేస్తున్న వెంకటేశ్వర్లు

నూతన మండలంలో వసతులేవి !

- పూర్తిస్థాయిలో ఏర్పాటుకాని ప్రభుత్వ కార్యాలయాలు
- నిధులు మంజూరైనా మొదలు కాని అభివృద్ధి పనులు
- ఇబ్బందులు పడుతున్న గట్టుప్పల్ మండల ప్రజలు


గట్టుప్పల్ పోలీస్ స్టేషన్


గట్టుప్పల్ -ధర్మతండా దారిలో కల్వర్టు నిర్మించాల్సిన ప్రదేశం

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్‌ను 2022, అక్టోబర్ 2న రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలంగా ప్రకటించింది. 20 నెలలు దాటుతున్నా నూతన మండలంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. దీంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలం ఏర్పాటుతో దూరభారం తగ్గుతుందనుకున్న ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గట్టుప్పల్ మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడంతోపాటు ఉన్న రెవెన్యూ, పోలీస్ శాఖలకు పూర్తి అధికారాలు ఇవ్వకపోవడంతో ప్రజలు పూర్వ మండలాలకు వెళ్లి పని చేయించుకోవాల్సి వస్తోంది.

ఏడు గ్రామాలు కలిపి నూతన మండలం..

గట్టుప్పల్‌ను ఏడు గ్రామాలతో కలిపి నూతన మండలంగా ప్రకటించారు. మునుగోడు మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామం, చండూరు మండల పరిధిలోని తేరట్‌పల్లి, ఖమ్మగూడెం, శేరిగూడెం, మర్రిగూడ మండలం నుంచి నామాపురం, అంతంపేట, సోమరాజుగూడ గ్రామాలను కలిపి గట్టుప్పల్ మండలంగా ఏర్పాటు చేశారు. గట్టుప్పల్ మండలంలో మొత్తంగా 15,100 మంది ఓటర్లు ఉన్నారు.

రెవెన్యూ, పోలీస్ శాఖ కార్యాలయాలు మాత్రమే..

అక్టోబర్ 2, 2022న గట్టుప్పల్‌ను ప్రభుత్వం నూతన మండలంగా ఏర్పాటు చేసింది. అదేరోజు రెవెన్యూ కార్యాలయంతోపాటు పోలీస్ స్టేషన్‌ను గట్టుప్పల్‌లో ప్రారంభించారు. కానీ రెవెన్యూ కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేయలేదు. దీంతో సమయానికి పనులు కాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారే గానీ గెజిట్ ఇవ్వకపోవడంతో ఫిర్యాదులు గట్టుప్పల్‌లో తీసుకుని దర్యాప్తులు మాత్రం పాత మండలాల నుంచే చేస్తున్నారు. స్టేషన్‌లో ఒక ఎస్‌ఐని మాత్రమే నియమించారు. పోలీస్ సిబ్బందిని కేటాయించలేదు. సిబ్బంది దశలవారీగా సర్కిల్‌లోని ఆయా మండలాల నుంచి ఒక్కొక్కరు చొప్పున వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. ఇక విద్యుత్ శాఖకు ఇటీవల ఏఈని నియమించారు. కార్యాలయం లేకపోవడంతో ఆరుబయటే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మిగిలిన శాఖలు ఏర్పాటు కాకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

ముందుకు సాగని అభివృద్ధి పనులు

గట్టుప్పల్ మండల కేంద్రం నుంచి అంతంపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.80 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కానీ రోడ్డు పనులు ముందుకు సాగడం లేదు. వావిళ్లపల్లి నుంచి గట్టుప్పల్‌కు రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు మంజూరైనా పనులకు గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ధర్మతండా నుంచి గట్టుప్పల్‌కు బీటీ రోడ్డు, ధర్మతండా దారిలో కల్వర్టు ఏర్పాటుకు రూ.35 లక్షల నిధులు మంజూరైనా పనులు సాగడం లేదు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.1.40 కోట్లు, సబ్ సెంటర్‌కు రూ.20 లక్షల నిధులు సిద్ధంగా ఉన్నా పనుల్లో పురోగతి లేదు. అంతంపేట నుంచి నామాపురం మీదుగా గట్టుప్పల్‌కు, వెల్మకన్నె నుంచి గట్టుప్పల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. పాలకులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించి సిబ్బందిని కేటాయించాలని, అదేవిధంగా అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి



గట్టుప్పల్ మండలంలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలి. గట్టుప్పల్ నూతన మండలంగా ఏర్పాటై 20 నెలలు దాటినా కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. ఏ పని కావాలన్నా పాత మండలానికి పోక తప్పడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఇక్కడే ఏర్పాటు చేయాలి.

–సుధాకర్‌నాయక్, దేవులతండా, అంతంపేట

అధికారుల దృష్టిలో ఉంది



గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ పరిపాలన అనుమతి విషయం పోలీసు ఉన్నతాధికారుల దృష్టిలో ఉంది. గట్టుప్పల్ మండల కేంద్రంలో ఫిర్యాదు చేసుకుంటే ప్రస్తుతం పాత మండలాల పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు చేస్తున్నాం. త్వరలో అందరికీ అందుబాటులో అన్ని సేవలు అందుతాయి.

–వెంకటయ్య, సీఐ చండూరు

తనిఖీలతో మూతబడిన ప్రాథమిక చికిత్స కేంద్రాలు

చండూరు : అర్హత, అనుమతులు లేకుండా పల్లెల్లో ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసుకొని స్థాయికి మించిన వైద్యం చేస్తున్నారని రెండు రోజులుగా రాష్ట్ర వైద్య మండలి సభ్యులు పోలీసుల సహకారంతో ఆర్‌ఎంపీ, పీఎంపీ చికిత్స కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. దీంతో చండూరు, గట్టుప్పల్ మండలాల పరిధిలోని చికిత్స కేంద్రాలు గురువారం మూతబడ్డాయి. చికిత్స కేంద్రాలకు అనుబంధంగా నడుపుతున్న మెడికల్ షాపులను సైతం మూసివేశారు. గ్రామాల్లో ప్రాథమిక చికిత్స కేంద్రాలు, మెడికల్ షాపులు మూతబడడంతో ప్రాథమిక చికిత్స కోసం వచ్చిన రోగులు ఇంటిముఖం పడుతున్నారు. ఎవరెవరు స్థాయికి మించిన వైద్యం అందిస్తున్నారో ఇప్పటికే రాష్ట్ర వైద్య మండలి సభ్యులు వివరాలు సేకరించి సిద్ధంగా ఉంచుకున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

రామగిరి(నల్లగొండ): ఉపాధి హామీ పథకం పని దినాలు సంవత్సరానికి 200 రోజులకు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం భిక్షం, గండమళ్ల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను అధ్యయనం చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు రోజుకు రూ.300 చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ 333 వల్ల కూలీలకు ఉపాధి లేకుండా పోయే పరిస్థితి నెలకొందన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కూలీలకు వేతనాలు సక్రమంగా అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఆకటి లింగయ్య, పోకల శశిధర్, వేణు, రాములమ్మ, మల్లమ్మ, ఝాన్సీ, లక్ష్మమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్‌ఐ శంకర్

రామగిరి(నల్లగొండ): నృత్యం నేర్చుకోవడం వల్ల మంచి నడవడిక, ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని టూటౌన్ ఎస్‌ఐ శంకర్ అన్నారు. నల్లగొండలోని శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నృత్య కళా కేంద్రంలో గురువారం వేసవి కాల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంప్రదాయ నృత్యంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం నృత్యం నేర్చుకున్నవారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అక్షర స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ, శిక్షకుడు పాలబిందల బాలు తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి బ్యాంకు 14వ వార్షికోత్సవం

చౌటుప్పల్ : పట్టణంలో పోచంపల్లి కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు 14వ వార్షికోత్సవాన్ని స్థానిక బ్రాంచ్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. బ్యాంకులో అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ కె.బాలసుబ్రహ్మణ్యం, సీఈఓ శ్రీనివాస్, మేనేజర్ కె.రాజు, అకౌంటెంట్ సాయి, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం


పూర్ణాహుతి నిర్వహిస్తున్న వేద పండితులు


కల్యాణం నిర్వహిస్తున్న రామకృష్ణస్వామి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని అక్కినేపల్లి లక్ష్మణవు–శ్రీదేవి స్వగృహంలో ప్రముఖ ప్రవచనకర్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి వారి ఆధ్వర్యంలో జరుగుతున్న భాగవత సప్తాహం వేడుకలు గురువారం ముగిశాయి. చివరి రోజు ఉదయం ఆరాధన పూర్తయిన తర్వాత సుదర్శన నరసింహ యజ్ఞం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి, సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఏడు రోజులపాటు భాగవత ప్రవచనాలు అందించిన శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యులను భక్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చకిలం వేణుగోపాలరావు, మురళీధర్రావు, పురుషోత్తమరావు, సీతారామానుజాచార్యులు,, రాఘవాచార్యులు, రామరంగాచార్య స్వామి, గోపాలకృష్ణమాచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హరితహారం చెట్లు నరికివేత


కట్టంగూర్‌లో జాతీయ రహదారి వెంట నరికివేయబడిన హరితహారం చెట్లు

కట్టంగూర్ : పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారంలో భాగంగా కట్టంగూర్ మండల కేంద్రంలో నాటిన చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. కట్టంగూర్ సంత ప్రదేశంలో జాతీయ రహదారి వెంట హరితహారం తొలి విడత కార్యక్రమంలో అధికారులు కానుగు మొక్కలు నాటారు. అవి పెరిగి పెద్దవి కావడంతో నల్లగొండ, హైదరాబాద్, నార్కట్‌పల్లి వైపు వెళ్లే ప్రయాణికులు చెట్ల కింద సేదదీరుతున్నారు. బస్సులు వచ్చే వరకు ప్రయాణికులు చెట్ల నీడన ఉంటున్నారు. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నీడనిచ్చే సుమారు పది కానుగ చెట్లను నరికివేశారు. దీంతో ప్రయాణికులు నిలువ నీడలేక ఎర్రటి ఎండలో బస్సుల కోసం వేచి ఉన్నారు. చెట్లు నరికివేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్‌గౌడ్ తెలిపారు.

‘బహుమతి’ కథల పుస్తకం ఆవిష్కరణ

చండూరు : పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కథల పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ రచయిత్రి ముంజులూరి కృష్ణకుమారి అన్నారు. చండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రచించిన బహుమతి పిల్లల కథల పుస్తకాన్ని గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన బాల సాహిత్య సదస్సులో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బుచ్చిరెడ్డి రాసిన బహుమతి పుస్తకంలో ఎన్నో మంచి కథలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి జుర్రు చెన్నయ్య, చొక్కాపు వెంకటరమణ, గంగిశెట్టి శివకుమార్, పుప్పాల కృష్ణమూర్తి, పైడిమరి రామకృష్ణ, లలితాదేవి, అమరవాది నీరజ, గరిపల్లి అశోక్, ఉండ్రాల రాజేశం, వడ్డేపల్లి వెంకటేష్, సాగర్ల సత్తయ్య, బీవీ.స్వామి, రామకృష్ణ, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.


పుస్తకావిష్కరణలో పాల్గొన్న రచయితలు, కవులు, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు

కనీస వేతనం అమలు చేయాలని వినతి


ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

మిర్యాలగూడ అర్బన్ : ఏరియా ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులకు జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని లేకుంటే సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరధ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్మికులందరికీ బీమా సౌర్యం కల్పించాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సయ్యద్‌తో పాటు ఏరియా ఆస్పత్రి కార్మికులు పాల్గొన్నారు.

రేపు గ్రామసభలు

మర్రిగూడ : ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జూన్ 1న అన్ని గ్రామాల్లో గ్రామ స్థాయి సమావేశం ఏర్పాటు చేసి అందరి సహకారంతో పలు తీర్మానాలు చేపట్టనున్నట్లు ఎంఈఓ గురువారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, 3 నుంచి బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను పాఠశాలల్లో చేర్చుకోనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు, ఉపాధ్యాయులు గ్రామసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు


నకిరేకల్ : విత్తనాల స్టాక్‌ను పరిశీలిస్తున్న ఏడీఏ రామారావు

నకిరేకల్ : రైతులకు సరిపడా విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయిని నల్లగొండ ఏడీఏ డి.రామారావు తెలిపారు. నకిరేకల్ మండలంలోని తాటికల్ పీఏసీఎస్ గోదాంలో ఉన్న విత్తనాల స్టాక్‌ను గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నకిరేకల్ మండలంలోని రైతులకు సరిపడా పచ్చిరొట్ట, జనుము, జీలుగు విత్తనాలు ఉన్నాయన్నారు. జీలుగ 30 కేజీల బ్యాగ్ రూ.1116, జనుము 40 కేజీల బ్యాగ్ రూ.1448 ధర ఉందన్నారు. జీలుగు 61.8 క్వింటాళ్లు, జనుము 11.60 క్వింటాళ్లు, పత్తి 25,255 ప్యాకెట్లు, వరి విత్తనాలు 451 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆయన వెంట ఏఓ ఎండీ జానివియా, ఏఈఓలు లింగయ్య, నాగరాజు, హిదాయతుల్లా, బీటీఎం విక్రమ్, సందీప్‌లు ఉన్నారు.

పచ్చిరొట్ట ఎరువుల పంపిణీ



చండూరులో ఎరువులు అందిస్తున్న ఏడీఏ ఎల్లయ్య, ఏఓ రేవతి

చండూరు : మండలంలోని రైతులకు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకుడు డి.ఎల్లయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దఫాలో మునుగోడు మండలానికి 30 క్వింటాళ్లు, చండూర్ మండలానికి 40 క్వింటాళ్లు, నాంపల్లికి 18 క్వింటాళ్లు, రెండో దఫాలో జీలుగ విత్తనాలు మునుగోడు మండలానికి 19.80 క్వింటాళ్లు వచ్చాయన్నారు. జనుము విత్తనాలు మునుగోడు మండలానికి 20 క్వింటాళ్లు, చండూర్‌కు 10క్వింటాళ్లు వచ్చాయని తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు భూమి పాసుపుస్తకం, ఆధార్ కార్డు జీరాక్స్‌లను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేసి సబ్సిడీ విత్తనాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఓ రేవతి, ఏఓ టెక్నికల్ మల్లేష్, ఎఈఓ నాగార్జున, రైతులు పాల్గొన్నారు

నేడు డీఎంహెచ్ఓ కొండల్‌రావు ఉద్యోగ విరమణ


డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు

నల్లగొండ టౌన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేయనున్నారు. జిల్లాలో పనిచేసిన ఐదేళ్ల కాలంలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నల్లగొండ మండలం మర్రిగూడ గ్రామంలో జన్మించిన డాక్టర్ కొండల్‌రావు 1882–87 విద్యాసంవత్సరంలో గాంధీ మెడికల్ కళాశాలలో మెడిసిన్ పూర్తి చేశారు. 1997లో విశాఖపట్టణం జిల్లా పాడేరులో మొదటగా వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగంలో చేరారు. అనంతరం ఖమ్మం, వరంగల్, కృష్ణా జిల్లాల్లో వివిధ హోదాల్లో పనిచేసి 2019లో నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష, విప్లవ భావాలు కలిగిన ఆయన జన నాట్యమండలి విప్లవ సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శించి ప్రజా సమస్యలపై గళమెత్తారు. స్వతహాగా కవి, రచయిత అయిన కొండల్‌రావు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పాటలు రాసి సాంస్కృతిక ప్రదర్శనలిచ్చి అవార్డులు అందుకున్నారు. కరోనా, డెంగీ, ఎన్‌సీడీ వ్యాధులపై పాటలు రాసి, పాడి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గురువారం కొండల్‌రావు ‘సాక్షి’తో మాట్లాడుతూ పుట్టిన గడ్డపైనే ఉద్యోగ విరమణ చేయడం చాలా సంతృప్తినిస్తోందని అన్నారు. శుక్రవారం నిర్వహించే సన్మాన సభకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్‌వీ.కర్ణన్, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ బీ.రవీంద్రనాయక్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జి.అజయ్‌కుమార్, కలెక్టర్ దాసరి హరిచందన, ఎస్పీ చందనా దీప్తి పాల్గొననున్నారు.

బాధ్యతతో పనిచేస్తే ఉద్యోగికి గుర్తింపు


నరసింహారెడ్డి దంపతులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ, ఎంఈఓ, పీఆర్‌టీయూ నాయకులు

నార్కట్‌పల్లి : బాధ్యతతో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఎంఈఓ నర్సింహ అన్నారు. నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఏపీ లింగోటం ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు గాయం నరసింహారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణ, బాధ్యతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన వారిని ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన నరసింహారెడ్డి–సబిత దంపతులను పలువురు సన్మానించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు సూదిరెడ్డి రవీందర్‌రెడ్డి, చిక్కుల మదనయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు విజయనగరం శ్రీనివాస్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ఇద్దయ్య, జిల్లా బాధ్యులు జడల వెంకన్న, సైదిరెడ్డి, వెంకన్న, అంజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమవుతున్నా పట్టించుకోరా..


మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు కొద్ది దూరంలోనే మూడు నుంచి నాలుగు చోట్ల రోడ్డు దెబ్బతిన్నది. అసలే ఇరుకుగా ఉన్న రోడ్డుపై వెళ్లాలంటే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దెబ్బతిన్న చోట తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– మర్రిగూడ

రిజర్వేషన్ల పెంపు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్ : రిజర్వేషన్లు పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ అన్నారు. గురువారం మిర్యాలగూడలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు 42శాతం పెంచిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో దేశ వ్యాప్తంగా కుల గణన చేపడుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేముల రామకృష్ణ, దాసరాజు శివ, గుండా ప్రసాద్, రమేష్, సంఘం సభ్యులు తదితరులున్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగిఉండాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగిఉండాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని 9, 10వ వార్డుల పరిధి మారుతీనగర్‌లోని శ్రీపెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించే హనుమాన్ జయంతోత్సవాల కరపత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, హనుమాన్ జయంతోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్‌చారి, ప్రతినిధులు ముత్యాల భూపాల్‌రెడ్డి, పోలోజు శ్రీనివాస్‌చారి, అన్నెమోని చంద్రయ్య, ముత్యాల హన్మంతరెడ్డి, దేప రాజు, ఎన్నం బాలరాజు, దోర్నాల పద్మర్షి, సుంకి రవి, కర్నాటి జనార్దన్, గుర్రం బాలరాజు, తదితరులు ఉన్నారు.